చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

విశ్వంభర, హైదరాబాద్ : ప్రజా విశ్వంభర దినపత్రిక, వీ3 న్యూస్ ఛానల్ ఛైర్మన్, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ కాచం సత్యనారాయణని హైదరాబాద్ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వనరుల సదస్సు విసికె విముక్త చిరుతల పార్టీ యూత్ విభాగం ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమానికి v3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ గారిని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో విసికె యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ విసికె విద్యార్థి విభాగం నాయకులు నవీన్ రాజ్ మరియు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ రోడ్లను వెంటనే రద్దు చేయాలి

విశ్వంభర, ఎల్బీనగర్ : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కొత్తపేట చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ ఆధ్వర్యంలోచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ హాజరై అనంతరం మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం 2025, వీబీ జిరామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను 6 సం॥ల క్రితం (2019, 2020 సం॥లలో) తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము. కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచి , కార్పొరేట్ల ప్రయోజనాలు, వారి లాభాలు పెంచేందుకే 2025 నవంబర్ 21న లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గ్యార క్రాంతి కుమార్, కమలమ్మ, ఇస్మాయిల్, శ్యామల, రమణమ్మ ,ఉష, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

2029 వరకు నేనే రాజు.. నేనే మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

పోటీ ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు పగ్గాలు తన చేతిలోనే ఉంటాయని పేర్కొంటూ, ప్రత్యర్థులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.

ఫోన్ ట్యాపింగ్ - కేసీఆర్ జైలు ప్రస్తావన

ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరిందని, దర్యాప్తు ఆధారంగానే చర్యలు ఉంటాయని రేవంత్ తెలిపారు. తాము ఫోన్లు ట్యాప్ చేయడం లేదని, ట్యాప్ చేసిన సంభాషణలు వింటే ఆయుష్షు తగ్గుతుందని సెటైర్ వేశారు. కక్ష సాధింపు లేదని, కేసీఆర్‌ను జైల్లో వేయాలనుకుంటే నిబంధనల ప్రకారమే వెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

కాళేశ్వరం కేటీఆర్‌పై ఈడీ ఎక్కడ?

కాళేశ్వరం ప్రాజెక్టు అధ్యయనం బాధ్యతను నిపుణుల కమిటీకి అప్పగించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు గేట్ల మరమ్మతులపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను ఖండించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విచారించిన ఈడీ, కేటీఆర్‌ను ఎందుకు విచారించడం లేదని రేవంత్ ప్రశ్నించారు. ఫార్ములా ఈరేసు అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని డాక్యుమెంట్లను సభలో పెడతామని ఆయన హెచ్చరించారు.

రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్‌లతో సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, కొత్త విమానాశ్రయాల ఏర్పాటు, రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'గాంధీ సరోవర్' ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను ఆహ్వానించారు. ఈ ప్రాజెక్టు విశేషాలను ముఖ్యమంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలో

ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నామని తెలిపారు. 1948 ఫిబ్రవరిలో మహాత్మాగాంధీ చితాభస్మాన్ని సరిగ్గా ఆ ప్రాంతంలోనే నిమజ్జనం చేశారని, ఆ చారిత్రక నేపథ్యాన్ని గుర్తుచేస్తూ, ఆ ప్రాంతాన్ని పర్యాటకంగా, పవిత్రంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

కొత్త విమానాశ్రయాలపై దృష్టి

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ తర్వాత, ముఖ్యమంత్రి పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో విమానయాన రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన అనుమతులు, నిధుల కోసం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. మామూనూరు విమానాశ్రయం భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున, నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. కొత్తగూడెం విమానాశ్రయం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఓఎల్ఎస్ సర్వే మరియు ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం విమానాశ్రయానికి ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినందున వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి అదనంగా 249.82 ఎకరాల భూమి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రికి తెలియజేశారు.

రైల్వే ప్రాజెక్టులపై చర్చ

అనంతరం కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆయనను కోరారు. కేంద్ర మంత్రులతో భేటీ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ముఖ్యమంత్రి వారికి అందజేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

వానాకాలం పంటకు (202526 సీజన్) సంబంధించి తాము అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకోవాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కలిశారు. వానా కాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎల్ఎంటీ) అనుమతించాలని.. కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో అదనంగా 18 ఎల్ఎంటీలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్ సీఐ సేకరించాలని కేంద్ర మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు. 202425 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి జోషిని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. 202425 వానా కాలం పంటకు సంబంధించి కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు నిర్దేశించారని, దానిని మరో రెండు నెలలు పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 201415 వానా కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని సీఎం, రాష్ట్ర మంత్రి కోరారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. నాడు సేకరణకు తాము రుణం తీసుకున్నామని.. దానికి వడ్డీ రూ.2 వేల కోట్లకుపైగా పెరిగిందని తెలియజేశారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

పట్టాభిరాం జయంతిని ఇంద్రజాలికుల దినోత్సవంగా గుర్తించాలి

వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ జయంతి వేడుకలు

విశ్వంభర, హైదరాబాద్ : విఖ్యాత ఇంద్రజాలికుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బి.వి. పట్టాభిరాం జయంతిని ప్రతి సంవత్సరం ఇంద్రజాలికుల దినోత్సవంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారికంగా గుర్తించాలని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. హైదరాబాదు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో గురువారం రాత్రి వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో డాక్టర్ బి.వి. పట్టాభిరాం 76వ జయంతి వేడుకలు నలభై మందికి పైగా ఇంద్రజాలికుల భిన్న ప్రదర్శనల నడుమ అద్భుతంగా నిర్వహించబడ్డాయి. వివిధ మాయాజాల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ, పట్టాభిరాం శిష్యరికంలో ఎందరో ఇంద్రజాలికులు ఎదిగి స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఆయన జయంతిని ఇంద్రజాలికుల దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ, తెలుగు ఇంద్రజాలికులకు పట్టాభిరాం గురువు,

మార్గదర్శి అని పేర్కొన్నారు. ప్రముఖ సంపాదకుడు కె. రామచంద్ర మూర్తి పట్టాభిరాం పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడుతూ, 1919 తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఇంద్రజాలాన్ని ప్రజాదరణ పొందేలా చేసిన మహానుభావుల్లో పట్టాభిరాం ఒకరని, ఆయన ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా ఎందరో జీవితాలను ప్రభావితం చేశారని వివరించారు.వంశీ రామరాజు మాట్లాడుతూ, పట్టాభిరాం పేరిట తొలి అవార్డును ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చొక్కాపు రమణ, జర్నలిస్ట్ వల్లీశ్వర్, వాణి ఉప్పల, పట్టాభిరాం సతీమణి జయ, కుమారుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సుంకరపల్లి శైలజ పర్యవేక్షించారు.

డోన్–సికింద్రాబాదు సెక్షన్ తనిఖీ

విశ్వంభర, సికింద్రాబాద్ : డోన్-సికింద్రాబాదు సెక్షన్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గురువారం తనిఖీ చేశారు. ఆయనతో పాటు హైదరాబాదు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.డోన్ నుంచి సికింద్రాబాదు వరకు రియర్ విండో తనిఖీ నిర్వహించి ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనల భద్రతపై సమీక్ష చేశారు. కర్నూలు సిటీ, ఎస్‌బీబీ జోగులాంబ, గద్వాల్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్ స్టేషన్లలో అమృత్ పథకం కింద జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ ప్రాంతాల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. తనిఖీ సందర్భంగా ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాలకు సంబంధించిన రైలు అభివృద్ధి అంశాలపై వినతులు సమర్పించారు.

సార్వత్రిక సమ్మెకు దళిత సంఘాల మద్దతు

విశ్వంభర, హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా బంద్, సార్వత్రిక సమ్మెకు గురువారం దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కార్మిక చట్టాల స్థానంలో కొత్త లేబర్ చట్టాలు భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో పలు కార్మిక సంఘాలు ఇవాళ బంద్ కు పిలుపునిచ్చాయి లేబర్ కోడ్ లు తమ హక్కుల ను హరిస్తూ యాజమాన్యలకు అధి కారం కట్టబెడుతున్నాయని, ట్రేడ్ యూనియన్లు ఆరోపిస్తున్నాయి. బ్యాంకు యూనియన్లు మద్దతు తెలుపడంతో బ్యాంకింగ్ సేవలకు కొంతఅంతారాయం కలుగుతుంది.

1) లేబర్ కనీస వేతనం రూ" 26,000/లకు పెంచాలి. 2) కార్మికులను భానిసలుగా మార్చే 4 లేబర్ కొడ్స్ లను రద్దు చేయాలి. 3) కాంట్రీబ్యూటరీ పిన్షన్ స్కిం‌ను రద్దు చేసి దాని స్థానంలో పాత పద్ధ తిని పునరుద్ధరించాలి. 4) కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెట్ చేయాలి. 5) పింఛనర్స్ కు వచ్చే బాకా యిలను వెంటనే చెల్లించాలి!!. అని పెండింగ్లో ఉన్న అనేక డిమాం డ్స్ వెంటనే నెరవేర్చాలని భారత్ దేశ వ్యాప్తంగా జరుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా 12022026 న ఉదయం 11 00 గంటలకు లోతుకుంట నర్తకి ఆల్వాల్ సెంటర్ లో అంబేద్కర్ యువజ న సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరస న కార్యక్రమానికి సి.యల్.యాదగిరి, కే.డి.రమేశ్,ఏ.శివకుమార్.యస్.శివ శంకర్,జి.రాజయ్య,ఎన్.అశోక్ రెడ్డి, ఏ.దయాకర్,అశోక్ కుమార్, ఢిల్లీ సురేష్, పీ.బి.ఓంకార్,మారన్, నర్సింగ్ రావు, సంతోష్ సాగర్, మొదలగు వారు పాల్గొన్నారు.

శంకర నారాయణ 'పన్ దిరి' సంపుటి ఆవిష్కరణ

విశ్వంభర, హైదరాబాద్ : సీనియర్ జర్నలిస్ట్, హాస్యవధాని శంకర నారాయణ రచించిన 'పన్ దిరి' సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై నిర్వహించారు. గానసభ ఆధ్వర్యంలో, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి ముఖ్య అతిథిగా హాజరై సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శంకర నారాయణ హాస్యాన్ని మేళవిస్తూ రాజకీయ, సామాజిక అంశాలపై సున్నితంగా ఆలోచింపజేసే విధంగా రచనలు చేస్తారని పేర్కొన్నారు. గతంలో వచ్చిన 'ఫన్ పరాగ్', 'పన్ ఛామృతం' వంటి రచనల్లో వ్యంగ్యం, అధిక్షేపం సమతుల్యంగా ఉండి పాఠకులను ఆకట్టుకున్నాయని అన్నారు. ప్రముఖ దినపత్రికలో కాలమిస్టుగా ఆయన ఎన్నో ప్రతిభావంతమైన వ్యాసాలు రాస్తున్నారని అభినందించారు. పాటల రచయిత, స్వరకర్త రాయారావు విశ్వేశ్వరరావు సంపుటిని సమీక్షిస్తూ, నేటి ఒత్తిడి జీవితంలో విసుగు తగ్గించే మంచి టానిక్ ఈ 'పన్ దిరి' అని అన్నారు. పుస్తకం వంద శాతం నవ్వు అందిస్తుందని, తప్పక చదవాలని సూచించారు.శంకర నారాయణ మాట్లాడుతూ, పత్రికల్లో తాను రాసిన అంశాలే తర్వాత హాస్యవధానానికి బాటలు వేసాయని చెప్పారు. త్యాగరాయ గానసభ తనకు కళాభూమిగా భావిస్తానన్నారు. కార్యక్రమం ముగింపులో గానసభ సంయుక్త కార్యదర్శి చక్రపాణి వందన సమర్పణ చేశారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశ్వంభర, ఎల్బీనగర్ : 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మె చైతన్యపురి డివిజన్ లోని చైతన్యపురి పెయింటర్స్ లేబర్ అడ్డా దగ్గర, కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు అన్ని ట్రేడ్ యూనియన్లు కలుపుకొని ర్యాలీ నిర్వహించి సమ్మె చేయడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ కాచం సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మల్లెపాక వీరయ్య,గంధం మనోహర్ రాష్ట్ర నాయకులు, సమ్మెను ఉద్దేశించి ప్రసంగించారు.. నాలుగు లేబర్ కోడ్స్ అంటే ఏమిటి? బ్రిటిష్ కాలం నుండి కార్మికులు వారి ప్రాణ త్యాగాలు అర్పించి 29 కార్మిక చట్టాలను సాధించుకున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చారు ,కారణం ఎందుకు అంటే? బడా పెట్టుబడిదారులు కార్మికులు 8 గంటలు పని చేస్తున్నందువల్ల నష్టాల్లో ఉన్నారు, వారి బాగోగుల గురించి 8 పని గంటలు తొలగించి 12 గంటలు మార్చారు. కార్మికులందరూ ఆర్థిక అభివృద్ధితో విలాసవంతంగా సంతోషంగా ఉన్నారంట!! అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లుగా 12 గంటలు వద్దు పది గంటలు బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం 2గంటలు తగ్గించి 10 గంటలు పని చేయాలని, జీవో తీసుకొచ్చి వెంటనే అమలు చేసే ప్రయత్నం చేస్తుంది.. . వాస్తవంగా బడా వ్యాపారులు కార్పొరేట్ శక్తులు నష్టాల్లోఉన్నారా!! లక్షల కోట్లకు అధిపతులై విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు.. సరూర్ నగర్ సర్కిల్ భవన నిర్మాణ కార్మిక యూని యన్ సిఐటియు

అధ్యక్షులు ఎండి లతీఫ్, వృత్తిదారుల సంఘం నాయకులు సిహెచ్. వెంకన్న , రంగారెడ్డి జిల్లా రజక సంఘం కార్యదర్శి సి. మల్లేష్, కృష్ణ, కే. రాములు, గోపీనాయక్, కట్టా శ్రీనివాస్, గోకు మల్ల చైతన్య, కే చంద్రయ్య ,ఎల్ శంకర, పి శ్రీను, హనుమంతుబట్టు, పరశురాములు, బి నరసింహ, సిహెచ్ యాదగిరి, డి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు–కార్మిక వ్యతిరేక విధానాలపై హైదరాబాదులో గర్జన

బాగ్ లింగంపల్లి నుండి ఇందిరా పార్క్ వరకు భారీ నిరసన ర్యాలీ

విశ్వంభర, హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ, సభ నిర్వహించారు. ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె సందర్భంగా బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ నుంచి ఇందిరాపార్క్ వరకు వేలాదిమంది కార్మికులు, రైతులు, సంఘాల నాయకులు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ భారీ ర్యాలీలో కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, గిరిజన సంఘాలు, ఆటో కార్మిక సంఘాల యూనియన్లు, ఇంటి పనివారు, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "రైతుకు న్యాయం - కార్మికుడికి హక్కులు", "ప్రజావ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి" అంటూ నినాదాలు చేస్తూ నిరసనకారులు ఇందిరాపార్క్ చేరుకున్నారు. అనంతరం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, మోత రోహిత్ వివిధ సంఘాల నాయకులు రాంబాబు, మారయ్య, లక్ష్మణ్, పాలడుగు భాస్కర్, రాములు, టీ సాగర్, మీర్ ఇనాయత్ బాక్రి , పశ్య పద్మ,, సలీం, వి ప్రభాకర్, వెంకన్న, ఆర్ వెంకట్రాములు, వెంకటయ్య, మల్లు లక్ష్మి , లీసి మాట్లాడారు. ఐఎఫ్టీయూ, ఎఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో జరిగిన ర్యాలీ అరుణోదయ విమలక్క పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలపై మోపుతున్న విధానాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025, వీబీ గ్రామ్ జీ చట్టం 2025లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, స్కీమ్ కార్మికులు సహా అందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. విద్యుత్ బిల్లు రైతులు, గృహ వినియోగదారులపై అదనపు భారం మోపుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు, పీక్

అవర్ ఛార్జీల విధింపును వ్యతిరేకిస్తూ, ఎన్నికల హామీ ప్రకారం ప్రతి కుటుంబానికి మూడు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామసభల ఆధీనంలో గ్రామీణ ప్రజలకు పని హామీ కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్న చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. పంటల సేకరణ, పూర్తి రుణమాఫీ, ఉత్పత్తి వ్యయంపై యాభై శాతం అధిక కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి నాగయ్య, బి రాము, విస్సా కిరణ్, పి జంగారెడ్డి, అరిబండి ప్రసాద్ రావు, మూడ్ శోభన్, వెంకట్ రెడ్డి, బొప్పని పద్మ, అరుణ జ్యోతి, ఆశాలత, కోట రమేష్, మారన్న, రాము, జావేద్ తదితరులు పాల్గొన్నారు.